క్లుప్తంగా

మంత్రి పొన్నంకు సన్మానం



మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో ఎర్ర కుమార్

హుజూరాబాద్: రాష్ట్ర రవాణా, బీసీసంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను శుక్రవారం పట్టణానికి చెందిన తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎర్ర కుమార్ శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని కుమార్ తెలిపారు.

నర్సరీని పరిశీలించిన డీఆర్‌డీవో



నర్సరీని పరిశీలిస్తున్న శ్రీలతారెడ్డి

రామడుగు: మండలంలోని వెదిర గ్రామ నర్సరీని శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లెంకల శ్రీలతారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా నర్సరీలో మొక్కల పెంపకం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వెదిర జిల్లా పరిషత్ పాఠశాలలో స్నేహిత కార్యక్రమంలో పీడీ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రాధ, పంచాయతీ కార్యదర్శి రమేశ్, హెచ్‌ఎం రాజమౌళి పలువురు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



పరిసరాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

శంకరపట్నం: మండలంలోని మక్త గ్రామంలో పారిశుధ్య పనులను శుక్రవారం తహసీల్దార్ అనుపమ పరిశీలించారు. ప్రతీ ఒక్కరు మరుగుదొడ్లు వినియోగించుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించారు. గ్రామంలో ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పల్లిపల్లి గ్రామంలో కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తున్నారని మౌఖికంగా ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి, గ్రామస్తులు దితరులు పాల్గొన్నారు.

గావ్ చలో అభియాన్



గావ్ చలో అభియాన్‌లో నాయకులు

రామడుగు: మండలంలోని రుద్రారం గ్రామంలో గురువారం రాత్రి బీజేపీ నాయకులు గావ్ చలో అభియాన్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి గ్రామంలో నిద్ర చేశారు. కార్యక్రమంలో నాయకులు కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, కోటగిరి నరేంద్రచారి, దేవయ్య, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి



ప్రచారం చేస్తున్న నలుబాల వేణుగోపాల్

హుజూరాబాద్‌రూరల్: పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలంటూ శుక్రవారం మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ ప్రజలకు అవగాహన కల్పించారు. మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట సంచులు వాడాలన్నారు. ప్లాస్టిక్‌తో వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని, వాడకం తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

సప్తగిరికాలనీ: నగరంలోని ముకరంపుర ప్రాథమిక పాఠశాల ధన్గర్‌వాడీలో శుక్రవారం వెహర్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అహ్మదాబాద్ ఆధ్వర్యంలో వినికిడి లోపం, సరిగ్గా మాట్లాడలేని 18 ఏళ్ల లోపు విద్యార్థులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. డీఈవో సీహెచ్ జనార్దన్‌రావు, ఆంజనేయులు, మధుసూదనాచారి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన పీవీ నరసింహారావుకు భారతరత్న





హుజూరాబాద్‌లో సంబరాలు జరుపుకుంటున్న పీవీ జిల్లా సాధన సమితి నాయకులు, బాణాసంచా కాల్చుతన్న బీజేపీ నాయకులు

హుజూరాబాద్: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడాన్ని హర్షిస్తూ శుక్రవారం రాత్రి పీవీ జిల్లా సాధన సమితి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పీవీ సేవలను గుర్తించి కేంద్రం భారతరత్న ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పీవీ పేరిటా హుజూరాబాద్‌ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీవీ జిల్లా సాధన సమితి నాయకులు సదానందం, వెంకటరాజం, రత్నం, రాజన్న, సారయ్య, డాక్టర్ శేఖర్, రమేశ్, మల్లారెడి, రాజేందర్, గోపాల్‌రావు, జగన్నాథం, రాజేంద్రప్రసాద్, రఘుపతి, గంగిశెట్టి వీరన్న, మాడిశెట్టి వీరన్న, కృష్ణమూర్తి, ఐలయ్య, ఓదెలు, భూపతి చక్రపాణి, మల్లేశ్, శనిగరం భాస్కర్, సమ్మయ్య, కడారి ఆదాం, ముక్క రామస్వామి, లంక దాసరి కొమరయ్య పాల్గొన్నారు. భారతరత్న ప్రకటించడం పట్ల పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ సమీపంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... దశాబ్దాలుగా దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పీవీని పట్టించుకోలేదన్నారు. రాజకీయాలకు అతీతంగా దేశానికి పీవీ చేసిన సేవలను గుర్తించి ప్రధాని మోదీ భారత రత్న ప్రకటించిందన్నారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, ముత్యంరావు, సుమన్, సత్యనారాయణరెడ్డి, దేవేందర్‌రావు, సంజీవరెడ్డి, సంజీవ్, మండల సాయిబాబా, మధిర రమేష్, బండి సాయి కృష్ణ, తేలుకుంట్ల శ్రీనివాస్, పుల్లూరి శ్రీకాంత్ ఉన్నారు.

హుజూరాబాద్‌రూరల్: దేశ సంస్కరణల్లో కీలక భూమిక పోషించిన పీవీ నరసింహారావుకు భారత రత్నం ప్రకటించడం హర్షనీయమని పీవీ ట్రస్ట్ సేవా అధ్యక్షుడు బెల్లి రాజయ్య ప్రకటనలో పేర్కొన్నారు. దేశాభివృద్ధికి పీవీ చేసిన సేవలను కేంద్రం గుర్తించి భారతరత్నం ప్రకటించడంపట్ల కృతజ్ఞతలు తెలిపారు.



జమ్మికుంట: హర్షం వ్యక్తం చేస్తూ పీవీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఖాదీ కార్మికులు, సిబ్బంది

జమ్మికుంట: పీవీ నరసింహారావుకు కేంద్రం భారత రత్న ప్రకటించడం పట్ల ఖాదీ ప్రతిష్టాన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కార్యకర్తలు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. పీవీ చిత్రపటానికి పూలమాల వేసి సంబరాలు జరుపుకున్నారు. వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్టాన్‌కు 1983 నుంచి 2004 వరకు వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగారని, వెయ్యి మందికి జీవనోపాధి కల్పించారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఖాదీ ప్రతిష్టాన్ కార్మికులు పాల్గొన్నారు.

చొప్పదండి: పీవీ నర్సింహారావుకు కేంద్రం భారత రత్న ప్రకటించడం పట్ల మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ్ మెంబర్ సెక్రెటరీ ఇప్పనపల్లి సాంబయ్య హర్షం వ్యక్తం చేశారు. పీవీ 1967 నుంచి పదహారేళ్లు ప్రతిష్టాన్ చైర్మన్‌గా పని చేశారని తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో పీవీ కృషి అమోఘమని ఎంపీపీ చిలుక రవీందర్ కొనియాడారు.

వెరిఫికేషన్‌కు సహకరించాలి



దరఖాస్తుల పరిశీలనలో మున్సిపల్ కమిషనర్

చొప్పదండి: ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న పట్టణంలోని లబ్ధిదారులు వెరిఫికేషన్ చేసే వార్డు అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం వెరిఫికేషన్‌లో పాల్గొన్నారు. దరఖాస్తుదారులు అవగాహన లోపం, వివరాల నమోదులో గందరగోళంతో సమాచారం తప్పుగా అందించారని, ముగ్గురు సభ్యుల బృందం పూర్తి వివరాలను పరిశీలించేందుకు ఇంటింటికి వస్తున్నారని, ప్రజలు సహకరించాలన్నారు. 10న సర్వే పూర్తి చేయనున్నారని, వార్డు అధికారి, ఆశా కార్యకర్త, రిసోర్స్ పర్సన్‌లు పరిశీలిస్తున్నారని తెలిపారు. వెంట మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

వీణవంక: మండలంలోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పీహెచ్‌సీని సందర్శించి సిబ్బంది లేకపోవడంవ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈవిషయంపై సాక్షిలో కథనం ప్రచురితం కావడతో జిల్లా వైద్యాధికారి సందర్శించి పలు సూచనలు చేశారు. తప్పనిసరిగా వైద్య సిబ్బంది అదుబాటులో ఉండాలని హెచ్చరించారు. సుఖప్రసవాలు, కుటుంబ నియంత్రణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకుసాగాలి



మాట్లాడుతున్న ఆరోగ్యశాఖ అధికారి సుజాత

హుజూరాబాద్: విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకుసాగాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుజాత అన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని బోర్నపల్లి మహాత్మాజ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో నిర్వహించిన స్నేహిత కార్యక్రమంలో మాట్లాడారు. చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, గురుకుల పాఠశాలలను విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. అనంతరం విద్య, ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. టెలీమానస్ హెల్ప్‌లైన్‌కు విద్యార్థులు ఫోన్ చేసి అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో భాగ్య లక్ష్మీ, వెద్యాధికారి మధుకర్, ఆరోగ్య పర్యవేక్షకుడు ఎస్ రమేశ్, ప్రిన్సిపాల్ సంపత్, ఐసీడీఎస్ సోషల్ వర్కర్ రమేశ్, కొండపాక రోహిణి, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితపై విద్యార్థులకు అవగాహన



రామడుగు: మాట్లాడుతున్న ఎంఈవో వేణుకుమార్



ఇందుర్తిలో మాట్లాడుతున్న సీడీపీవో...

మానకొండూర్: చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్నేహితపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీఓ సబితాకుమారి హాజరై మాట్లాడారు. బాలల సురక్షిత, విద్యా ప్రాధాన్యత, ఇంటర్నెట్ వినియోగం, డ్రగ్స్ మొదలగు అంశాలు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం ఉప వైద్యాధికారి మాధురి, ఏఈఓ సతీశ్, ఏఎన్‌ఎం కవిత, సీఏ లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామడుగు: మండల కేంద్రం రామడుగు జిల్లా పరిషత్తు పాఠశాలలో శుక్రవారం స్నేహిత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ మాట్లాడుతూ, సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని ఏలా పరిష్కరించుకోవాలో వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి రజిత, హెచ్‌ఎం పద్మజ, హెచ్‌సీ రాజయ్య, పీడీ రమేశ్, వైద్య సిబ్బంది పవన్, నారాయణ, శిరీషా, మంజుల, అంగన్‌వాడీ టీచర్, అంజలి పాల్గొన్నారు.

నియామకం



మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలో శుక్రవారం జామియా మజీద్ కమిటీ సమావేశం సయ్యద్ సిరాజొద్దీన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో సయ్యద్ షర్ఫొద్దీన్‌ను మజీద్ కమిటీ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్‌హమీద్‌అలీ (సాజిద్), ఎండీ అమీరుల్లా ఖాన్, సాదక్, షరీఫొద్దీన్, అజీజ్, సయ్యద్ జుబేర్, పటేల్‌గౌసొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



ఎన్నికైన సభ్యులు

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి గ్రామంలో గంగిపల్లి గ్రామప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల అధికారి శైలజ పర్యవేక్షణలో గ్రామశాఖ అధ్యక్షుడిగా జిల్లాల పర్శరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా చౌదరి ఐలయ్య, డైరెక్టర్లుగా జక్కుల శ్రీలత, జినుక రాజ్‌కుమార్, నర్సాని లక్ష్మయ్య, నూకల పోషాలు, రాదారపు సరోజనను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువాలతో సన్మానించారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి

హుజూరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు రెండో విడుత నిధులు వెంటనే విడుదల చేయాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు బాసాల రామస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో మాట్లాడారు. నియోజకవర్గంలో నాలుగువేల కుటుంబాలకు దళితబంధు నిధులు విడుదల చేయాల్సి ఉందని, దీనిపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. దళితబంధు ఖాతాల ఫ్రీజింగ్‌ను వెంటనే ఎత్తి వేయాలన్నారు. ఎంతోమంది లబ్ధిదారులు అప్పులు చేసి యూనిట్లు నిర్వహిస్తున్నారని, నిధులు వస్తాయో రావో అనే బెంగతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, నిధులు విడుదల చేయకపోతే ఆందోళనలు చేపడుతామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్, మండల అధ్యక్షులు గిన్నారపు మహేందర్, నాయకులు కొంగల కుమార్ యాదవ్, మంద సమ్మయ్య, దొడ్డె శ్రీనివాస్, పంజాల దిలీప్ గౌడ్, పుల్లలా నరేశ్, మాటూరి అజయ్‌గౌడ్, రామ్‌శ్రీనివాస్, మూగల శేఖర్, మొలుగూరి శ్రీనివాస్ ఉన్నారు.

నైపుణ్యాలు పెంచుకోవాలి



మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు ఉద్యోగ సాధనకు స్కిల్స్ పెంపొందించుకోవాలని వరంగల్ కాకతీయ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ అధ్యక్షతన అవుట్ కంబెస్ట్ ఎడ్యుకేషన్ వర్క్‌షాపు ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాలలో నేర్చుకున్న విద్యా, విజ్ఞానంతో పాటు ప్రతి విద్యార్థి నైపుణ్యాలను నేర్చుకోవటంపై దృష్టి సారించాలన్నారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు అన్నిరకాల స్కిల్స్ ఇనుమడింపజేసుకోవాలన్నారు. పారిశ్రామిక, ఐటీ రంగం వైపు వెళ్లాలనుకునే విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, ఉద్యోగానికి కావాల్సిన స్కిల్స్‌ను కళాశాలలో చదువుతున్న సమయంలోనే నేర్చుకోవాలన్నారు. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, కొత్త మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి.రాజేశ్వర్‌రావు, ఐక్యూ ఏసీ ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ అండ్ డీన్ డాక్టర్ ఎం.ఏ సతీశ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం



చెక్కు అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

జమ్మికుంట: జమ్మికుంట మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు జక్కె విజయ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుని కుటుంబానికి భరోసాగా జమ్మికుంట ఫొటో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నింటి నాగేందర్, జిల్లా అధ్యక్షుడు సిరి రవి ఆధ్వర్యంలో రూ.1.60 లక్షల చెక్కు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య సలహాదారుడు మయూరి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ చందు, మిట్టరామ్ పటేల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రియేటివిటీతోనే జీవితంలో రాణింపు



విద్యార్థిని అభినందిస్తున్న శేఖర్‌రావు

రామడుగు: విద్యార్థులు జీవితంలో రాణించాలంటే క్రియేటివిటీ ఉండాలని ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం వెలిచాల సరస్వతి స్కూల్ విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఇంటర్ స్కూల్ కాంపిటీషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు రాచమల్ల నవనీత, సిరిపురం సాయిచరణ్, మేకల భవిష్య, రేగూరి మనస్వి, బైరగోని సుహాని, పెద్ది సిరిని అభినందించారు. కార్యక్రమంలో ట్రస్మా మండల అధ్యక్షుడు పంజాల జగన్మోహన్‌గౌడ్, మాజీ సర్పంచ్ ప్రమీల, సరస్వతి హెచ్‌ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కన్వీనర్ ఉపుల సత్యం, న్యాయవాది రమేశ్ పలువురు పాల్గొన్నారు.

క్షేత్ర ప్రదర్శన

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సిర్సపల్లి గ్రామంలో శుక్రవారం రైతు రవీందర్‌రావు పొలంలో పురుగుమందుల వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఎంసీ స్నీప డేను పురస్కరించుకొని కంపెనీ ప్రతినిధులు కొత్త కలుపు మందువాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. క్షేత్ర ప్రదర్శనలో సమీప గ్రామాల రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతితినిధులు సురేంద్ర, నరేశ్, చక్రధర్, రైతుడిపో డిస్ట్రిబ్యూటర్ తదితరులు ఉన్నారు.



సిర్సపల్లిలో పురుగుమందు వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధులు

గురుకుల విద్యార్థులకు బదిలీ అవకాశం

జమ్మికుంట: రాష్ట్రంలోని 250 ఎస్సీ గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు బదిలీ అవకాశం కల్పిస్తూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్ణయం తీసుకుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీజీపీఏ(తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ శుక్రవారం ప్రకటనలోపేర్కొన్నారు. 2023–24 విద్యా సంవత్సరంలో 5,6,7,8,9వ తరగతుల విద్యార్థులు, ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 12వ తేది వరకు ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని, ఆసక్తి గలవారు సమీప గురుకులాలకు దరఖాస్తు చేసుకోవాలని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తప్పుడు సంకేతం పంపొద్దు

జమ్మికుంట: కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే దళితబంధు ఇస్తలేదని లబ్ధిదారులకు తప్పుడు సంకేతం పంపిస్తున్నారని, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితబంధు నిధులు, ఖాతాలు ఫ్రీజ్ చేసిందని బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సదయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్వగృహంలోమాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు చిత్తశుద్ధి లేకనే నిధులు మంజూరు చేయలేదన్నారు. రెండో విడుత నిధుల విడుదల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇప్పటికే మంత్రులు ఉత్తమ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయారని, దళితబంధు ఇచ్చేలా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, అనుమానాలు, అపోహలు పెట్టుకోవద్దని కోరారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభుదాస్, అశోక్, మహేశ్, లక్ష్మయ్య, రాజ్‌కుమార్, మైస సురేశ్, శ్రీనివాస్, సాగర్, జపానియా, మహేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మొలుగూరి సదయ్య

తప్పిపోయిన బాలుడి అప్పగింత

సప్తగిరికాలనీ: నగరంలోని మార్కెట్‌లో ఈనెల 3న అనుమానాస్పదంగా తిరుగుతూ వన్‌టౌన్ పోలీసుల కంట పడిన బాలుడు కిషన్‌కుమార్(12)ను శుక్రవారం తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాలు. 3న మార్కెట్ ఏరియాలో కిషన్‌కుమార్‌ను పోలీసులు గుర్తించి విచారించగా సమాధానం చెప్పలేదు. 1098 ద్వారా బాలల సంక్షేమ సమితి ఎదుట ప్రవేశపెట్టగా వారు విచారించినా సరైన సమాధానాలు ఇవ్వలేదు. దీంతో ఆ బాలుడిని తాత్కాలికంగా నగరంలోని ఓపెన్ షెల్టర్ హోమ్ ఫర్ బాయ్స్‌లో ఉంచారు. ఓపెన్ షెల్టర్ హోమ్ వారు ఆ బాలుడిని విచారించగా పశ్చిమబెంగాల్‌లోని కలకత్తా ప్రాంతానికి చెందిన వాడిగా కొన్ని ఆధారాలు చెప్పగా వారికి సమాచారం అందించారు. వారు శుక్రవారం సిడబ్ల్యూసీని సంప్రదించి ఆ బాలుడు మా కుమారుడే అని ఆధారాలు చూపించడంతో వారికి అప్పగించారు. బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. కలకత్తా ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో నాల్గో తరగతి వరకు చదివి కుటుంబ ఆర్థిక పరిస్థితులు, గొడవల వల్ల చదువు మానేశాడని, ఫిబ్రవరిలో తన అమ్మమ్మతో కలిసి హైదరాబాదులో ఉంటున్న వారి దగ్గరి బంధువుల ఇంటికి వచ్చే క్రమంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అమ్మమ్మతో మిస్ అయినట్లు తెలిపారు. అమ్మమ్మ కోసం వెతికి చివరికి రైలు ద్వారా తప్పిపోయి కరీంనగర్ చేరుకున్నాడని అన్నారు. బాలుడి తల్లిదండ్రులను గుర్తించి సీడబ్ల్యూసీకి అప్పగించిన వన్‌టౌన్ పోలీసులకు, 1098కు, సీడబ్ల్యూసీకి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలి



విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో మాట్లాడుతున్న చైర్మన్ తిర్మల్‌రావు

మానకొండూర్: విద్యుత్ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారంకాకపోతే విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకువచ్చి సత్వర సేవలు పొందాలని సీజీఆర్ఎఫ్ 1 చైర్మన్ తిరుమల్‌రావు విద్యుత్ వినియోగదారులకు సూచించారు. మండలంలోని చెంజర్ల 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ మీటరులో లోపాలు, కేటగిరి మార్పిడి, వోల్టేజీలో హెచ్చుతగ్గులు, వివిధ సమస్యలు ఫోరం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఫోరంలో ఎలాంటి ఫీజు లేకుండానే సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. ఈ మెయిల్, వాట్సప్ నంబర్లు 9440811299, 8333923840 ద్వారా సమస్యను తెలిపితే పరిష్కారం చూపుతామని, ఫోరం సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ ఫైనాన్స్ మెంబర్ చరన్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎస్ నరేందర్, కరీంనగర్ ఎస్ఈ గంగాదర్, కరీంనగర్‌రూరల్ డీఈ తిరుపతి, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ అల్లునూర్ వెంకటరమణ, మానకొండూర్ ఏఈ ఫసీ అహ్మద్, ఇండస్ట్రియల్ వినియోగదారులు, రైతులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.